# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.03/2026 తేది. 24-02-2026

డియర్ కామ్రేడ్స్,

## కృతజ్ఞతలు

ఈ నెల 13 మరియు 14, 2026న మన యూనియన్ సర్కిల్ కార్యవర్గ సమావేశములు కా॥ బి. సునీత గారి అధ్యక్షతన ఆదిలాబాద్ పట్టణములో నిర్వహించబడినవి. ముందుగా జండావందన కార్యక్రమముతో సమావేశములు ప్రారంభమైనవి. కా॥ బి. సునీత, మన సర్కిల్ అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేయగా, కా॥ జె. సంజయ్ జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్ గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగుర వేశారు. ఆ తరువాత మన అధ్యక్షుల వారి తొలిపలుకులతో సమావేశము ఆరంభమైనది. ముందుగా తెలియజేసిన ఏజెండా ప్రకారం కాకుండా రెండు అంశములను అధ్యక్షుల వారి అనుమతితో పొందుపరచి సభా ఆమోదము పొందనైనది. అవి ఏమనగా, (1) పరీక్షలు, (2) కారుణ్య నియామకాలు. ఈ మధ్య కాలంలో మరణించిన కామ్రేడ్లకు 2 ని॥లు మౌనం పాటించి వారికి సంతాపము తెలుపడమైనది. ఆ తరువాత సర్కిల్ కార్యదర్శి గారు ఏజెండాలో ఉన్న సమస్యలపై అన్ని వివరాలు సుదీర్ఘంగా తెలియజేశారు. ఈ సమావేశాలకు 3 జిల్లాలు (కరీంనగర్, నల్గొండ, వరంగల్) మినహాయించి అన్ని జిల్లాల కార్యదర్శులు మరియు మెజార్టీ సర్కిల్ కార్యవర్గ సభ్యులు హాజరైనారు. ముందుగా జిల్లా కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు తమ దృష్టిలో వున్న పెండింగ్ సమస్యల గురించి చర్చించారు.

1) ముఖ్యంగా వి.ఆర్.ఎస్. తరువాత సమస్యలు తగ్గినవి. మరియు స్టాఫ్ కూడా తగ్గినది. మిగిలివున్న సమస్యలు పరిష్కరించుటలో అధికారులు నిర్లిప్తంగా వుండుట విచారకరం. ప్రతి రోజు సమావేశాల పేరుతో దాటవేయుట సరియైన విధానం కాదని తెలియజేస్తున్నాను. మీ ముందుకు కొన్ని సమస్యలు తెలియజేస్తున్నాను. 1) ఇ.పి.ఎఫ్, జి.పి.ఎఫ్.లలో నున్న సమస్యను పరిష్కరించక పోవుట. (2) ఆర్.జె.సి.ఎం.లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయక పోవుట. (3) కరీంనగర్‌లో మహిళా ఉద్యోగులకు విశ్రాంతి గది కేటాయించక పోవుట. (4) ఆదిలాబాద్‌లో గ్రూప్-డి డ్యూటీలలో ఎన్.ఎఫ్.టి.ఇ. వారికి వివక్షత చూపుట. (5) సిరిసిల్లాలో మహిళా ఉద్యోగులను రాత్రి 10.00 గంటల వరకు పని చేయించుట. (6) రిటైర్‌మెంట్ కన్న ముందు ఉద్యోగి కోరుకున్న స్థలానికి బదిలీ చేయక పోవుట. (7) ఇమ్యూనిటీ ట్రాన్స్‌ఫర్లు ఇచ్చుటలో చొరవ చూపకపోవుట. ఇలా చాలా చిన్న చిన్న సమస్యలు నెలల తరబడి పరిష్కరించబడుట లేదు. ఒక వైపు 3వ వేజ్ రివిజన్ పరిష్కరించబడుట లేదని ఒక బాధ. మరొక విధంగా జిల్లాలలో వున్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కాకపోవుడం దురదృష్టకరం. వీటన్నింటిపై సుదీర్ఘంగా చర్చించిన తరువాత సర్కిల్ యూనియన్ మరొక సారి సి.జి.ఎం.

గారి దృష్టికి తీసుకువెళ్ళి వాస్తవాలు చెప్పాలని నిర్ణయించడమైనది. లేనిచో ఏప్రిల్ నెలలో ఆందోళన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించడమైనది. అదే విధంగా టెలికం హౌస్ గూర్చి మార్చి చివరి వారంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించడమైనది.

ఆదిలాబాద్ జిల్లా కామ్రేడ్లు పట్టుదలతో పనిచేసి అందరి మన్ననలను పొందారు. వచ్చిన అతిథులందరినీ శాలువలతో సత్కరించి ఎవరికి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తపడ్డారు. వారి సేవా నిరతికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

ఈ సమావేశాలు సజావుగా జరగడానికి మన సర్కిల్ అధ్యక్షులు కా॥ బి. సునీత గారు రూ. 5,000/-లు, కా॥ ఎ. సాలమన్ రాజు గారు రూ. 5,000/-లు మరియు కా॥ పి. రమేష్, రిటైర్డ్ జె.ఇ. గారు రూ. 5,000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళం ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. మొదటి రోజు సమావేశం సా॥ 5.30 గంటలకు ముగిసింది.

రెండవ రోజు అనగా తేది. 14-02-2026న తిరిగి సమావేశం జరగగా మొదటి రోజున జరిగిన నిర్ణయాలపై పునరాలోచించి ఈ సమావేశాలు సజావుగా జరపడానికి సహకరించిన కా॥ బి. ప్రభాకర్ గారిని (సాయిరాం), జిల్లా మరియు సర్కిల్ యూనియన్లు ఘనంగా సత్కరించినాయి.

ఈ సమావేశాలకు శ్రీమతి మేరీ జేసిస్, డి.ఇ., ఎస్.టి.ఆర్. మరియు కా॥ ప్రమోద్ కుమార్ డి.ఎస్., ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ., కా॥ విలాస్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హాజరై సందేశానిచ్చారు. వారికి ధన్యవాదములు.

చివరిగా కా॥ జె. సంజయ్ జిల్లా అధ్యక్షుల వందన సమర్పణతో సమావేశములు ముగిసినవి.

2) తేది. 18-02-2026న డైరెక్టర్ హెచ్.ఆర్.తో గుర్తింపు కల్గిన యూనియన్లు తేది. 05-02-2026న ఇచ్చిన 15 సమస్యలపై చర్చించడం జరిగినది. దీని వివరాలు మేనేజ్‌మెంట్ తొందరలో తెలియజేయగలదు. ఈ రోజు డైరెక్టరు గారు తెల్పిన ప్రకారం 3వ వేజ్ రివిజన్ బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డులో అప్రూవల్ అయ్యింది. దాన్ని తొందరలోనే డి.ఒ.టి.కి పంపిస్తామని చెప్పారు

3) పెరిగిన ఐ.డి.ఎ.పై ఈ రోజు వరకు ఆర్డర్లు రాలేదు. కారణాలు చెప్పడం లేదు, గుర్తించాలి.

4) ఈ నెలలో జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులకు మరియు దానికి మద్దత్తు తెలిపిన కార్మికులందరికీ విప్లవాభివందనములు.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు,

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ